TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 97 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.01.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## వెంపేట్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతివేడుకలు.



అమృత్ తెలంగాణ మెట్పల్లి రూరల్ అక్టోబర్ 31: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్బంగా జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా వెటర్నరీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి,గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డా.కె మనీషా పటేల్, ఎన్.ఎన్. ఎన్ ప్రోగ్రావ్ం కోఆర్డినేటర్ డా. ఎం.స్రవంతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. గోపాల కృష్ణ డా. పి విశాల్ కుమార్ డా. ఆర్. సురేష్ డా పి. మల్లేష్.. డా. వి రవికాంత్

పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రవి గంగాధర్, ఆఫీస్ సబర్డినేట్ దిలీప్,చిరంజన్, మోహన్,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు దశకంఠ రాజు,శంకర్ రెడ్డి,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషి

చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించిన పోలీసు సిబ్బంది.
దేశ ఐక్యతను, భద్రతను కాపాడుతానని సిబ్బందిచే ప్రతిజ్ఞ.
జాతీయ ఐక్యత దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) నిర్వహణ
అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా కార్యాలయ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బంది సమక్షంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు తో సత్కరించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరితో సర్దార్ చేసిన సేవలను గూర్చి కొనియాడారు. జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహిస్తూ సిబ్బంది అందరిచే దేశ ఐక్యమత్యం సమగ్రత భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితం అవుతానని అంతేకాక ఈ సందేశాన్ని తోటి వారందరితో విస్తరింప చేయడానికి గట్టిగా కృషి చేస్తానని సత్యం ప్రతిజ్ఞ చేస్తున్నాను సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క దర్శనీయత చర్యల వల్ల లభ్యమైన నా దేశ ఏకీకరణ స్ఫూర్తితో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను నా దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటునందిస్తానని సత్య నిష్టతో తీర్మానం చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి సిబ్బంది అందరికీ తెలియజేస్తూ ఆయన స్వతంత్ర భారత తొలి హోం శాఖ మంత్రిగా సేవలందించారని అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న 565 సంస్థానాలను విలీనం చేయడంలో కీలకపాత్రను పోషించడం జరిగిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ స్టేట్ విలీనంలో ముఖ్యపాత్రను పోషించడం జరిగిందని తెలిపారు. అతివాదులలో ఒకరైన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర సమరయోధులలో ముఖ్యమైన వారిని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహల్లాద, సూపరిండెంట్లు సంజీవ్, సిసి కొండరాజు, రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

వరంగల్ /హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: అధైర్యపడొద్దని అండగా ఉంటామని వరద బాధితులకు సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇస్తామని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం హనుమకొండ, వరంగల్, సిద్దిపేట జిల్లాల్లో తుపానుతో దెబ్బతిన్న ప్రాంతాల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డితో కలిసి సీఎం ఏరియల్ సర్వే నిర్వహించారు. హుస్నాబాద్‌లో నీటమునిగిన పంటలు, దెబ్బతిన్న రోడ్లు, కూలిన కల్వర్టులు, వ్యక్తులు గల్లంతయిన ప్రదేశాలను పరిశీలించారు. నష్టాలపై నివేదకలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన హుస్నాబాద్, కోహెడ, భీమదేవరపల్లి, అక్కన్నపేట, ఎల్కతుర్తి మండలాల్లో జరిగిన మొత్తం నష్టాన్ని రికార్డు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు.




అనంతరం హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని సమ్మయ్యనగర్, కాపువాడ, పోతననగర్ ప్రాంతాలను సందర్శించి వరద బాధితులను పరామర్శించారు. హనుమకొండ కలెక్టరేట్‌లో ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి వరదలపై పలు ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ఇందిరాగాంధీ ఛాయాచిత్రం వద్ద నివాళులర్పించారు. తుపాను నష్టంతో పాటు పంట నష్టాలకు సంబంధించి వెంటనే సర్వే చేసి నివేదికలను పంపాలని తెలిపారు. పంట నష్టాల సర్వేల్లో ప్రజాప్రతినిధులను కూడా తీసుకువెళ్లాలని సూచించారు.

ప్రకృతి విపత్తుపై కేంద్ర ప్రభుత్వ సాయం కోసం ప్రయత్నిస్తామని, కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇన్‌చార్జి మంత్రుల నేతృత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో వెంటనే సమీక్షా సమావేశాలను ఏర్పాటు చేసి జిల్లాల్లో జరిగిన నష్టాలపై నివేదికను రూపొందించాలన్నారు. త్వరితగతిన ప్రిన్సిపల్ సెక్రెటరీల ఆధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించుకోవాలని, అనంతరం వారం రోజుల్లో హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్లతో సమావేశాన్ని నిర్వహిస్తామని, ఈ సమావేశంలో నివేదికలతో రావాలని కలెక్టర్లు, ఉన్నత అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. తుపాన్ నేపథ్యంలో భారీ వర్షాలతో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆదేశించారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇవ్వనున్నట్టు చెప్పారు. ఇండ్లు పూర్తిస్థాయిలో దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆవులు, గేదెలు చనిపోతే రూ.50 వేలు, గొర్రెలు, మేకలు చనిపోతే రూ.5 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వాతావరణంలో చాలా మార్పులు వచ్చాయని, క్లౌడ్ బరస్ట్‌లపై దృష్టి కేంద్రీకరించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విపత్తు తాత్కాలిక మేనని తేలిగ్గా తీసుకోవద్దని, తరుచూ వచ్చే అవకాశముందని, దీనికి పరిష్కారం కనుగొనాలని అన్నారు.

సీఎం హడావుడి పర్యటన.. ఉసూరుమన్న బాధితులు

సీఎం రేవంత్‌రెడ్డి రాక కోసం గంటలతరబడి వేచి చూస్తే కనీసం తమ గోడు చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వలేదని వరద బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ నగరంలోని సమ్మయ్యనగర్, కాపువాడ, పోతననగర్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మయ్యనగర్‌లో కొద్దిమంది బాధితులతో మాత్రమే సీఎం మాట్లాడారు. అయితే మధ్యాహ్నం 2.00 గంటలకు సీఎం రావాల్సి ఉండగా, ఏరియల్ సర్వే ముగించుకొని 3.00 గంటలకు వచ్చారు. తొలుత సమ్మయ్యనగర్‌కు వెళ్లిన ఆయన అక్కడ భారీగా వేచిచూస్తున్న బాధితులను పరామర్శించకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం అంబేద్కర్ భవన్ రోడ్డులో బ్రిడ్జి వద్దకు వచ్చి వరదను పరిశీలించి అక్కడి నుంచి కాపువాడ, పోతననగర్‌కు వెళ్లారు. అక్కడ ఎవరినీ పరామర్శించకపోవడంతో బాధితులు ఉసూరుమ న్నారు. కాపువాడకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి భద్రకాళి చెరువు మత్తడిని కారులో ఉండే పరిశీలించి అక్కడి నుంచి నేరుగా పోతననగర్‌కు వెళ్లారు. పోతననగర్‌లో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి ముంపు పరిస్థితిని సీఎంకు వివరించారు. గంటల తరబడి సీఎం కోసం వేచి చూసినా మా బాధ చెప్పుకునే పరిస్థితి లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, సీఎం పర్యటనలో భారీ బందోబస్తు నేపథ్యంలో వరద బాధితులు సీఎం వద్దకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది.

నాలాల్లో కబ్జాలు తొలగించాల్సిందే..

నాలాల్లో కబ్జాలుంటే వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలన్నారు. పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వరంగల్ నగరం స్మార్ట్‌సిటీ పథకానికి గడువు పెంచేలా అనుమతి తీసుకొచ్చామని, స్మార్ట్ సిటీ కింద ఎన్ని పనులు పూర్తి చేశారో నివేదిక ఇవ్వాలన్నారు. వరంగల్, హనుమకొండ నగరాలకు సంబంధించి మున్సిపల్, ఇరిగేషన్ అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులతో పాటు సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్, విప్ డాక్టర్ రాంచందర్ నాయక్, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, ఉన్నతాధికారులు అరవింద్‌కుమార్, రాహుల్ బొజ్జా, స్టీఫెన్ రవీంద్ర, ఈ. శ్రీధర్, 12 జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం...... శాన్విత కు అండగా మనమందరం ఉందాం తాసిల్దార్ శ్రీకాంత్....



శాన్విత వైద్య ఖర్చులకు తమ వంతు సహాయంగా పదిహేను వేల రూపాయల చెక్కును అందజేస్తున్న తహసిల్దార్ శ్రీకాంత్



తమ వంతు సాయంగా 13 వేల రూపాయలను అందజేస్తున్న ఎంపీడీవో పుష్పలత

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) అక్టోబర్ 31 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రానికి చెందిన దివ్యశ్రీ -ధర్మరాజు దంపతుల కూతురు శాన్విత (4) ఇటీవల కేజీబీవీ పాఠశాలలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు వేడివేడి పప్పు పాత్రలో పడి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదులోని రెయిన్ బో హాస్పిటల్ కు తరలించారు. చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. నర్సాపూర్ జి తహసిల్దార్ శ్రీకాంత్, తమ సిబ్బంది తో తమ వంతు సాయంగా రూ.15 వేలను అదేవిధంగా ఎంపిడిఓ పుష్పలత 13,050 మొత్తం 28050 వేల యాభై రూపాయలను చిన్నారి కుటుంబ సభ్యుల తరుపున కేజీబీవీ ప్రత్యేక అధికారి వీణ, కు శుక్రవారం తమ సిబ్బందితో కలిసి చెక్కు ను అందజేయడంతో పాటు చిన్నారి త్వరగా కోలుకోవాలనిఆకర్షించారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న



శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారనికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బోరజ్ మండల్ గిమ్మ గ్రామంలోని ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ శుక్రవారం పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఉపాధ్యాయుడు జుకంటి మహేందర్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జోగు రామన్న గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ఓ అరుదైన గౌరవమని. నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది అన్నారు..

ఉపాధ్యాయుల అడుగుజాడల్లో నవ సమాజాన్ని నిర్మించగల శక్తిని విద్యార్థులు కేవలం గురువుల నుండి మాత్రమే సంపాదించగలుగుతారన్నారు.

# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం పోషణ మాసం వేడుకలు.

## సర్దార్ పటేల్ ఆలోచనలు అందరికీ ఆదర్శం కావాలి జిల్లా కలెక్టర్ రాజార్షి షా




ఐక్యత ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజార్షి షా






సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజార్షి షా



హాజరైన అంగన్వాడి టీచర్స్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జాతీయ ఐక్యత దినోత్సవం, పోషణ మాసం వేడుకలు శుక్రవారం ఆదిలాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి జిల్లా పరిషత్ హాల్ వరకు నిర్వహించిన ఐక్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ రాజార్షి షా ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు "దేశం ఒకటే – మనసులు కలవాలి", "పటేల్ మన ప్రేరణ" వంటి నినాదాలతో ఉత్సాహంగా నడిచారు. అనంతరం జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ఏకీకరణలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన దూరదృష్టి, ధైర్యం మనందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, ఆలోచనలు ప్రతి భారతీయుడు అనుసరించాలని కోరారు. పటేల్ మార్గంలో నడిస్తేనే ఐక్యమైన భారత్ మరింత బలపడుతుందని తెలిపారు. పోషణ మాసం ప్రాధాన్యంపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి పోషకాహారం ఎంతో అవసరం. పిల్లలు, గర్భిణీ స్త్రీలు,బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. స్థానికంగా లభించే పప్పులు, ఆకుకూరలు, పండ్లతో వంటకాలు తయారు చేసి తీసుకుంటే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యవంతమవుతుందని, అందుకే అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం కలెక్టర్ పోషణ మాసం, ఎక్తా దివాస్, దశముక్త భారత్ అంశాలపై అధికారులు, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. పోషణ మాసం పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశేష సేవలందించిన అంగన్‌వాడీ సిబ్బందిని ప్రశంసాపత్రాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించిన కలెక్టర్, స్థానిక ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. "స్వస్థ భారత్ – పోషిత భారత్" అనే నినాదంతో రూపొందించిన ఫ్లెక్సీపై సంతకం చేసి కార్యక్రమానికి శుభారంభం చేశారు. సెల్ఫీ పాయింట్ వద్ద అధికారులతో కలిసి కలెక్టర్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సోమ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి శ్రీనివాస్ జిల్లా మహిళా శిశు సంక్షేమఅధికారిమిల్క,అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి "బోస్ ఫెలోషిప్" ప్రారంభం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి యువత సమాజంలో సానుకూల మార్పు సృష్టించాలంటే విద్యతో పాటు నైపుణ్యాలు, సృజనాత్మకత కూడా అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి, సామాజిక అభివృద్ధికి దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంకేతిక శిక్షణ, అభివృద్ధి సంస్థ (TTDC)లో, "బోస్ ఫెలోషిప్" సామాజిక సంస్థ భారత్ దేకో ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయన, సమాజంలో స్థిరమైన మార్పు రావాలంటే విద్యతో పాటు సమర్థవంతమైన నైపుణ్యాలు కూడా అవసరమని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ ఫెలోషిప్ యువతకు సృజనాత్మక ఆలోచనలకు ప్రేరణనిస్తుందని కలెక్టర్ తెలిపారు. వాలంటీర్లు స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు బోధన అందించనున్నారని, ఐదు రోజుల వర్క్‌షాప్‌లో పాల్గొన్న 75 మంది వాలంటీర్లను కలెక్టర్ అభినందించారు. ఆదిలాబాద్ జిల్లాలోని భిన్న భాషా, గిరిజన ప్రాంతాల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని భాషా నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఫెలోషిప్ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, సమాజ సేవా భావం వంటి అంశాలపై ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. అలాగే కలెక్టర్ వాలంటీర్లకు "బోస్ ఫెలోషిప్ కిట్స్"ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ దేకో ప్రతినిధులు అనుశ్రీ, గిరికుమార్, అనూష, విశాల, శివాని, అంజలి, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి. జిల్లా కలెక్టర్ రాజార్షి షా




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా పక్కన ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి గణేష్ జాదవ్



సమావేశానికి హాజరైన లెక్చరర్స్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వందశాతం సాధించేలా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపల్స్, సంక్షేమ శాఖాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కళాశాలలో వందశాతం విద్యార్థుల హాజరు, పరీక్షల్లో ప్రగతి, విద్యా ప్రమాణాల పెంపుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం, కళాశాల వారీగా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులతో నేరుగా సంప్రదించి హాజరు శాతం మెరుగుపరచాలని, సంక్షేమ శాఖలు, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

విద్యా నాణ్యతతో పాటు ప్రతి కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, సంక్షేమ శాఖ అధికారులు సునీత, రాజలింగు, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవూర పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

పెద్దవూర : అమృత్ తెలంగాణ: మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో పెద్దవూర, పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్ ఐ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్ హెచ్ ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి సాధారణంగా ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, పోషకాహార పథకాలు, డిజిటల్ విద్య, విద్యార్థుల భద్రత వంటి అంశాలపై జిల్లాల కలెక్టర్లు, విద్యాధికారులు సమన్వయంతో పని చేయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆదేశించారు.








వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్ని జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల పరిశుభ్రత, పెయింటింగ్, సివిల్ వర్క్స్ పురోగతి, ఇంటర్నెట్ కనెక్టివిటీ, ల్యాబ్‌లు, లైబ్రరీలు, అకాడమీ ప్రాజెక్టులు, AMS యాప్ వినియోగం, FRS హాజరు వ్యవస్థ వంటి అంశాలను పరిశీలించారు. పీఎం పోషణ పథకం కింద LPG కనెక్షన్లు, కిచెన్ గార్డెన్లు, వంట పరికరాల కొనుగోలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నమూనాల పరిశీలనలను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా, మెనూ ప్రకారం ఉండేలా చూడాలని, వంట కోసం కేవలం LPG వాడాలని ఆమె ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు, నాణ్యమైన బోధన అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫేస్ రికగ్నైజింగ్ హాజరు అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని చెప్పారు. కలెక్టర్లు తరచుగా పాఠశాలలు తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, భద్రతను పరిశీలించాలని సూచించారు. జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలపై దృష్టి సారించి, అన్ని విద్యార్థులు ఆధార్ కార్డులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం భవిత సెంటర్లు ఏర్పాటు చేయాలని, పదో తరగతి, ఇంటర్మీడియేట్ ఫలితాలను సమీక్షించి, వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, అదనపు కలెక్టర్ సోమ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోనో చబ్రా, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ అన్నారు.




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. పలు సూచికలలో వంద శాతం పురోగతి సాధించాలని పేర్కొన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలను నిరంతరం ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయాలని వివరించారు. విద్య, వైద్యం, పోషక లోపాల నిర్మూలన, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలలో మెరుగైన ప్రగతిని సాధించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి అంబాజీ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.






సమావేశానికి హాజరైన అధికారులు


అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలన్నారు. సుందరీకరణ పనులు చేపట్టి, మరుగుదొడ్లు, పెయింటింగ్స్, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాలలో గుర్తింపు పొందిన జిల్లాకు చెందిన ప్రముఖులతో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమ ప్రచారానికి సంబంధించి వీడియోలను రూపొందించాలని వివరించారు. జిల్లా ప్రజల నుంచి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం నిర్వహణ గురించి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానించాలని సూచించారు. సంబంధిత అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికు పరామర్శించిన మోహన్ రావ్ పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్



నిర్మల్ జిల్లా కుబీర్, అక్టోబర్, 31 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని మలేగాం గ్రామంలోనీ తుంగన్వార్ అను, యొక్క మాతృ మూర్తి తుంగన్వార్ భూదేవి, ఇటీవల మృతి చెందడం వల్ల బాధిత కుటుంబ సభ్యులను ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పాటిల్‌లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలని సూచించారు

# ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





సమావేశానికి హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళ మైనార్టీ యోజన పథకానికి సంబంధించి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను ఈ పథకం కింద ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకం అమలు ద్వారా మైనారిటీ వర్గాల మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించి, మహిళల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే పెంబి మండలంలో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కింద ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని విద్యాశాఖ సెక్రటరీ యోగితా రానా అన్నారు.







వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి– శుక్రవారం రాత్రి విద్యాశాఖ సెక్రటరీ యోగితా రానా, అన్ని జిల్లాల కలెక్టర్లతో విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించాలని తెలిపారు. ప్రతీ రోజు పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతం సంపూర్ణంగా ఉండేలా చూడాలన్నారు. ఫేస్ రికగ్నైజింగ్ హాజరు అన్ని పాఠశాలల్లో అమలు కావాలన్నారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ, విద్యార్థులకు అందుతున్న విద్య, సౌకర్యాలు పర్యవేక్షించాలని అన్నారు. అన్ని అవసరమైన పాఠశాలల్లో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. విద్యార్థులందరికీ ప్రతీ రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని చెప్పారు. కలెక్టర్లు పాఠశాలలు తనిఖీ చేసినప్పుడు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. అన్ని బడుల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు కేవలం ఎల్పీజీ గ్యాస్ ను మాత్రమే వాడాలన్నారు. కిచెన్ షెడ్ లు ఉండాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అనారోగ్య సమస్యలు అధిగమించాలని వివరించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ, వారి సామర్థ్యాలను పరీక్షించాలన్నారు. విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి, వారి ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్ ఫలితాలపై సమీక్షించారు. అన్ని జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని వివరించారు. ప్రతీ పాఠశాలలో రీడింగ్ రూములను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. యూడైస్ వివరాలను సమీక్షించారు. పాఠశాలల్లో విద్యార్థుల రక్షణకు పకడ్బంది చర్యలు చేపట్టాలని వివరించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఆధార్ కార్డులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం భవిత కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఒక్క అంశాన్ని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉండాలని అన్నారు. అధికారులు ప్రతీ రోజూ విద్యాశాఖపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ భోజన్న, డిఐఈఓ పరుశు రాం, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాక్ పట్ల గ్రామంలో వీడిసి ఆగడాలు


- దళితుల పట్టా భూముల్లో అక్రమంగా మట్టి.రోడ్డు నిర్మాణం
- అక్రమంగా వేసిన రోడ్డును వెంటనే తొలగించాలనీ.
- ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన దళిత సంఘాల నాయకులు
- జిల్లాలో దళితుల భూముల కి రక్షణ ఏది
- గ్రామాల్లో అరాచాలకు పాల్పడుతున్న వీడిసి లపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- అధికారులు వీడిసి సభ్యులపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమం తీవ్రతరం
- అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా నాయకులు



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం



దళితుడి భూమిలో అక్రమంగా వేసిన రోడ్డు ను పరిశీలిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు



TELANGANA STATE AMBEDKAR YUVAJANA SANGAM
Estd : 1976 (Reg. No. 1033/77)
NIRMAL DIST.

Kuntolla Venkata Swamy
State Vice-President
Cell : 9948106696

H.No. 1-3-124/34,
Gollapet (Ambedkar Colony),
NIRMAL Dist. - 504106. (TS)

Ref :

Date : 31/10/2025

సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేసిన దృశ్యం

నిర్మల్ అక్టోబర్ 31 ( అమృత్ తెలంగాణ) నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో దళితుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన గ్రామ విడీసీ సభ్యులపై చర్యలు తీసుకొని దళితుల భూమిని తిరిగి వారికి అప్పగించాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని కలెక్టర్ , ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడిస్తామని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ హెచ్చరించారు , గత రెండు రోజుల క్రితం దళితుల పట్టా భూమిలో దౌర్జన్యంగా మట్టి రోడ్డు వేశారని దానిని వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని సోన్ మండల ఎమ్మార్వో ని కలిసి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేసిన ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అన్నారు మట్టి రోడ్డు వలన అక్కడ ఉన్న పంట పొలాలకు నీరు అందించే కాలువ పూడికతో నిండిపోవడం వలన పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయని 24 గంటలలో అక్కడ మట్టి రోడ్డుని తొలగించకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు ఆలస్యం అయితే విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అన్నారు జిల్లా నాయకులు రవి, సుధీర్, రమేష్, బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నరసయ్య, బోర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మహనీయుల అడుగుజాడల్లో నడవాలని బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి, దేశ ఐక్యతకు కృషి చేసిన ధీశాలి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పటేల్, ఇందిరాగాంధీ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయమని అన్నారు. నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి గా ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన, బ్యాంకుల జాతీయకరణ వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి, వ్యవహారపరంగా ఎలా ఉండాలనేదానికి ఇందిరా గాంధీ ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. అటు భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంలోని 565 సంస్థానాలను భారత ప్రభుత్వంలో ఆయన విలీనం చేయడం జరిగిందని గుర్తుచేశారు. దేశ ప్రజలను ఐక్యతా భావన వినిపించిన సర్దార్ పటేల్ ఆదర్శనీయుడని వారి ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రహీం భాయ్ ,MD ఆఫీసర్,Sk ఖలీల్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ వసీం,MD మూర్తుజా , సమీర్ , Sk ఫయీమ్ , Sk అలీం , కొదురుపాక సురేష్కు మార్ , గౌతమ్ , నవీన్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , రాజన్న , రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





నినాదాలు అర్పిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కీ సన్మానం



ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి సన్మానించిన దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి అక్టోబర్ 31 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల నాయకుడు బర్కుంట గంగారం ఆధ్వర్యంలో మర్యాదపూర్వద కలిసి పలు విషయాలను చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్స్ , సత్యనారాయణ, బొడ్డు లక్ష్మణ్ తదితరులు.

# ఘనంగా ఇంద్ర గాంధీ వర్ధంతి వేడుకలు.



ఇంద్ర గాంధీ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా బైంసా అక్టోబర్ 31 అమృత్ తెలంగాణ బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంక్షోభాలను సవాలుగా స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళ భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ, వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ మాశెట్టిపాల్గొన్నారు వార్,చోండి రాజేశ్వర్,మాజీద్, చౌదరి, ఎస్డి ఆలా,అహ్మద్ ఖాన్,సాయినాథ్,సోమాజి, అవినాష్, ఇమ్రానొద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# నామకరణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న మోహనరావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్



నామకరణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్రావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా అక్టోబర్ 31 అమృత్ తెలంగాణ భైంసా పట్టణం లోని సాయి బాబా మందిరం (బాగుబాయ్ గుట్ట) కిసాన్ గల్లీ లో హిందూ వాహిని మహిష పట్టణ అధ్యక్షులు బజానోళ్ల వినాయక్ రాజ్లి కుమారుడి రుద్రాన్ష్, నామకరణ మహోత్సవ కార్యక్రమ లో ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహనరావు పాటిల్లి,తో మనోజ్ సేట్ , రామకృష్ణ, ఆకుల రంజిత్, సంజు పాటిల్, పాల్గొనడం జరిగింది

# నాలుగేండ్ల చిన్నారిపై యువకుల లైంగిక దాడి

చౌటుప్పల్ రూరల్ :అమృత్ తెలంగాణ చౌటుప్పల్ పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం నాలుగేండ్ల చిన్నారిపై ఇద్దరు మధ్యప్రదేశ్ కు చెందిన యువకులు లైంగికదాడికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం .. చిన్నారికి చాక్లెట్ ఆశ చూపి అఘహిత్యానికి పాల్పడ్డారు. అయితే ఆ చిన్నారి భయంతో కేకలు వేయడంతో చుట్టుప్రక్కల ఉన్నవాళ్లు తలుపులు పగలగొట్టి చిన్నారిని కాపాడారు. అనంతరం బాలికను ఆస్పత్రికి తరలించి, ఈ అఘాయిత్యానికి ఒడిగట్టిన యువకులను పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి ఆందోళనాకరంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఆ ఇద్దరు నిందితులు మద్యం లేదా గంజాయి సేవించి చిన్నారిపై దారుణానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో బాదిత చిన్నారిని సిడబ్ల్యుసి బృందం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించింది. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు.

# : విఠలేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి......



కుబేర్ విట్టకేశ్వరుడు ఆలయంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుబీర్ అక్టోబర్ 31 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రం లోని శ్రీ విఠలేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ కీర్తనల కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, తో ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ కళ్యాణ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ రాములు, ఏఎంసీ వైస్ చైర్మన్ హైమద్,మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, మాజీ జడ్పీటీసీ సంజయ్ మాజీ సర్పంచ్ లు విజయ్,దత్తురామ్ పటిల్, మహిపాల్ రెడ్డి, దత్తు గౌడ్, దేవేందర్, బంక ఆనంద్,జావీద్, రావుఫ్,నాగలింగం, సాయినాథ్,సూదిరాజన్న, బి. సాయన్న, సాయినాథ్ ఏఎంసీ డైరెక్టర్ లు అరుణ్, అగ్గు మారుతీ, సుభాష్,మరియు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

**ఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ**
**ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన**
**మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు**







జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 31జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,ఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, ర్యాలీగా తరలివెళ్లి ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అంతకుముందుఇందిరా భవన్లో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి,మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఇందిరా గాంధీ అమర్ రహే.. "మా బేటా కా బలిదాన్ యాది కరే గా హిందుస్థాన్" కాంగ్రెస్ పార్టీ..జీవన్ రెడ్డి జిందాబాద్,అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ,దేశ స్వతంత్ర్యం అనంతరం దేశం కోసం దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలు త్యాగం చేసింది.ఖలిస్తాన్ ఉగ్రవాదులను నిలువరించేందుకు చర్యలు చేపట్టి ప్రాణాలు,పోగొట్టుకున్నారు. పాకిస్తాన్తో ముప్పు వాటిల్లకుండా ఇందిరా గాంధీ రాజ్యాంగ నీతితో పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా చీల్చి, దేశంలో శాంతి నెలకొల్పారు. బ్యాంకులను జాతీయం చేసి, సామాన్యులకు అందుబాటులోకి తీసుకు వచ్చారు.దున్నే వాడిదే భూమి అని యాజమాన్య హక్కులు కల్పించారు. ప్రతి గ్రామంలో భూమి సేకరించి, ఇల్లు నిర్మించిన ఘనత ఇందిరమ్మదే ఇందిరమ్మ గృహ సముదాయం లేని గ్రామం లేదు.ఇందిరా గాంధీ అమలు చేసిన పథకాలు నేటి ప్రభుత్వాల పథకాలకు బాటలు వేశాయి.కుల వృత్తిలపై హక్కులు,ఆధిపత్యం,కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అంటే,ఇందిరమ్మ రాజ్యం స్థాపన.. తాగటానికి నీళ్లు లభించని ప్రాంతంలో శ్రీరామ్ ప్రాజెక్ట్ నిర్మించి, సస్యశ్యామలం చేశారు. పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు భారత ఆహార సంస్థ ఏర్పాటు చేశారు.ఇందిరా గాంధీ, ఆలోచన విధానం, ఆదర్శనీయం.. తల్లి బాటలో నడిచిన తనయుడు రాజీవ్ గాంధీ..ప్రపంచ శాంతి కోసం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు త్యాగం చేశారు.కుల మతాలకు అతీతంగా యావత్ జాతిని ఏకాటిపైకి తీసుకు వచ్చేందుకు రాహుల్ గాంధీ భారత జో డో యాత్ర నిర్వహించారు.అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు

# వెంపేటలో ఉచిత పశువైద్య శిబిరం

**జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ,పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో...**






మెట్టుపల్లి రూరల్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 31 మెట్ పల్లి మండలం వేంపేట,గ్రామంలోజాతీయ సేవా పథకం లో భాగంగా జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ,పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని,గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. శ్రీనివాస్ ప్రారంభించారు ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు అనారోగ్యం ఉన్న గేదెలు,గొర్రెలు, మేకల్లో పేడ పరిశీలన చేసి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. డాక్టర్ ప్రకాష్, డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆవులు, గేదెలు, 4 నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, టీకాలు వేయడం ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది మరియు వాటి ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని అలాగే రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డా.కె మనీషా పటేల్, ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎం.స్రవంతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. గోపాల కృష్ణ డా. పి విశాల్ కుమార్ డా. ఆర్. సురేష్ డా పి. మల్లేష్.. డా. వి రవికాంత్ పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రవి గంగాధర్, ఆఫీస్ సబర్డినేట్ దిలీప్, చిరంజన్, మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు శంకర్, శ్రీనివాస్ అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్బంగా జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా వెటర్నరీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పాఠశాల ఉపాధ్యాయులు, వెటర్నరీ అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఎక్తా దివాస్ సందర్భంగా 2కే రన్ ప్రారంభించిన మెట్ పల్లి పోలీసులు




మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 31 : రాష్ట్రీయ ఎక్తా దివాస్ సందర్భంగా శుక్రవారం మెట్ పల్లి పోలీసులు పట్టణంలో రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి జాతీయ రహదారి మీదుగా బస్ డిపో చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. రెండు కిలో మీటర్లు పట్టణంలోని యువకులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, సిబ్బంది ఉత్సాహంగా పరిగెత్తారు. ఈ సందర్భంగా మెట్ పల్లి డీఎస్పీ రాములు మాట్లాడుతూ అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్త దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమం వల్ల దేశం మొత్తం ఒకటిగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, ఆల్ రౌండర్ గంగాధర్, మున్సిపల్ సిబ్బంది ముజీబ్, విద్యార్థులు, పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగం వెంటనే చర్యలు తీసుకోవాలి.



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 31 జిల్లా పూర్వ పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్, బుగ్గారం మండల పంచాయతీ అధికారి షేక్ అఫ్జల్ మియా లపై చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, పెద్దనవేని రాగన్న లు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు, నూతన జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ లకు శుక్రవారం పిర్యాదు చేశారు. ఈ ఇద్దరు అధికారులు బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత, ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ లతో కుమ్మక్కై ఉద్దేశ్యపూర్వకంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని, కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయిన కేసును నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు.

# అకాల వర్షాలకు పంట నష్టపరిహారం చెల్లించాలి. మల్లాపూర్ రైతుల డిమాండ్





మల్లాపూర్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 30 రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు మల్లాపూర్ లోని అన్ని గ్రామాల్లో పంటలు నష్టపోయాయి.ప్రభుత్వం సకాలం లో యూరియా బస్తాలు అందించక పోవడంతో అధిక దిగుబడి రాక ,కనీసం మొక్కుబడిగా పండిన మొక్కజొన్న పంటలు సకాలంలో కొనలేక తడిసి ముద్దయి పోయాయని ,అలాగే వరి పంటలు కోతకొచ్చే సమయానికి అకాల వర్షాలు ముంచుకొచ్చి రైతులను తీవ్రనష్ట పరుస్తుందని రైతులు బాధపడుతున్నారు ప్రపంచంలో మోసపోవడం తప్ప మోసం చేయడం తెలియని ఒకే ఒక వ్యక్తి రైతు ,అలాంటి రైతును నకిలీ విత్తనాల కంపెనీల దగ్గర నుండి,నకిలీ మందులు అంటూ పంట వేసిన దగ్గర నుండి , చేతికొచ్చే వరకు అడుగడుగునా మోసం చేస్తున్నారు .అందరూ మోసం చేసినా తట్టుకుని ప్రపంచానికి అన్నం పెట్టే రైతును చివరికి ప్రకృతి రూపంలో ఆదేవుడు కూడా మోసం చేస్తే ఎలా బ్రతికేదని రైతు ఆవేదన చెందుతున్నాడు. మేము అధికారంలోకొస్తే మీకు అవీస్తాం , ఇవీస్తాం అని చెప్పే ప్రభుత్వాలు రైతులు కష్ట కాలంలో ఉన్నపుడు ఎలాగైనా ప్రభుత్వం స్పందించి తగిన మద్దతు ధర ఇచ్చి పంటలను కొనాలని, అలాగే భారీగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!





నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్లో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్లను దక్కించుకుంది. మొరాకో సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

# చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాది నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.




# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ప్రెంచ్ ప్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com